< $1 Series
Rent / Print

1



ఎమ్బీయస్ ప్రసాద్

# అచలపతి కథలు

## 1

## ఎమ్బీయస్ ప్రసాద్

హాసం ప్రచురణలు
హైదరాబాద్

నెల అద్దెకు - రూ॥ 15 లు॥
ప్రింట్‌ఔట్ తీసుకోవడానికి రూ॥ 40 లు॥



## అంకితం

నా తొలిరచనల తొలి పాఠకుడు, ఆప్తమిత్రుడు,

**'పద్మభూషణ్' కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి**
('శాంతాబయోటెక్నిక్స్', 'హాసం') కి
ఈ నా తొలిపుస్తకం
ఓ కానుక

ఎమ్బీయస్ ప్రసాద్..

# కృతజ్ఞతలు

**ఆం**గ్ల హాస్యరచయిత పి.జి.ఉడ్‌హౌస్ రచనలంటే నాకెంతో ఇష్టం.

ఆయన రచనలు ఆస్వాదించడానికి భాష, శైలి అవరోధాలుగా ఉంటాయని ఫిర్యాదు చేసే తెలుగువాళ్లు చాలామంది నాకు తెలుసు. ఆయన భావవ్యక్తీకరణను తెలుగు పాఠకులకు పరిచయం చేయాలన్న ప్రయత్నమే ఇది. జీవ్స్, వూస్టర్ పాత్రల స్ఫూర్తితో అచలపతి, అనంతశయనంలను మలచుకుని ఈ కథలు రాశాను. కథాంశాలన్నీ మన వాతావరణానికి సంబంధించినవే, దిగుమతి చేసుకున్నవి కావు.

స్థాయి విషయంలో ఉడ్‌హౌస్ రచనలకు ఏమాత్రం సరిపోలకపోయినా ఉడ్‌హౌస్ అభిమానులకు సైతం ఈ కథలు నచ్చడం నా అదృష్టంగా భావిస్తాను.

క్లిష్టమైన కవిత్వం, క్లిష్టమైన వచనం తెలుగు పాఠకులకు అలవాటయినంతగా క్లిష్టమైన హాస్యం అలవాటు పడలేదు. అయినా ధైర్యం చేసి తన 'రచన' పత్రికలో ఈ కథలను ధారావాహికగా ప్రచురించి నా కెంతో మానసిక స్థయిర్యాన్ని ఇచ్చిన శ్రీ శాయి గారికి...

'రచన' సలహాదారుగా ఉన్న శ్రీ కాళీపట్నం రామారావుగారు వ్రాతప్రతి దశలోనే కథలు చూసి పులకించిపోయి నన్ను ప్రోత్సహిస్తూ వెంటనే ఉత్తరం రాశారు. ఒక ఔత్సాహిక రచయితకు అటువంటి స్ఫూర్తి నిచ్చిన కా.రా.మాష్టారుకు...

'వ్యాలే' అనే పదవి తెలుగునాట లేదు. జీవ్స్‌పై అభిమానం పెంచుకున్నవారే అతన్ని తెలుగైజ్ చేయగలరు. అందుకే లోగో వేసి పెట్టమని బాపుగారిని కోరడం జరిగింది. ఆయనకు కథలు నచ్చడం, లోగో వేసిపెట్టడం నా అదృష్టం. ఆ లోగోయే ముఖచిత్రంగా ఈ పుస్తకాన్ని అలంకరిస్తోంది. అందుకు బాపుగారికి...

కథల ప్రచురణ సాగే సమయంలోనే వాటిని అభిమానించి నన్ను ప్రోత్సహించి ఈ పుస్తకరూపానికి ముందుమాట రాసి ఇచ్చిన ముళ్లపూడి వెంకటరమణ గారికి....

ఈ కథలన్నీ దాదాపు 'రచన'లో నవంబరు 1995 – ఫిబ్రవరి 1999ల మధ్య

ప్రచురించబడ్డవే. 'అచలపతి-విచిత్రకోతి' 2001 లో ఆంధ్రభూమి వీక్లీ నిర్వహించిన హాస్యకథల పోటీలో రెండవ బహుమతి పొంది వారిచే ప్రచురించబడింది. ఆఖరికథ 'హాసం-హాస్య, సంగీత పత్రిక' తొలిసంచిక 1-16, అక్టోబరు, 2001 లో ప్రచురించబడింది. ఆయా పత్రికల సంపాదకవర్గాలకు, చిత్రకారులకు...

ఈ కథల కృతిపతి వరప్రసాద్ నాకు మూడు దశాబ్దాలుగా మిత్రుడు. నా రచనలను తొలుదొల్తగా చదివి, విమర్శించి, రచయితగా నన్ను నేను మలచుకోవడానికి సహకరించిన సాహిత్య, సంగీతాభిమాని. శాంతా బయోటెక్నిక్స్ ద్వారా ప్రాణరక్షక ఔషధాలను, టీకాలను అందుబాటు ధరల్లో అందించి మానవాళికి సేవ చేస్తున్న సజ్జనుడు. 'హాసం' హాస్య-సంగీత పత్రిక ద్వారా ఎందరో రసజ్ఞులను రంజింపజేసిన కళాపోషకుడు. అంకితం స్వీకరించడానికి సమ్మతించిన వరప్రసాద్‌కు...

ఆదరించి మూడు నెలలకే ద్వితీయముద్రణ సాధ్యం చేసి, మూడో ముద్రణను కూడా ఆదరించిన పాఠకులకు....

ప్రింట్ వెర్షన్‌లోని 18 కథల్లోని 9 కథలను మొదటి భాగంగా యీ ఈ-బుక్ రూపంలో వెలువరించడానికి దోహదం చేస్తున్న కినిగె డాట్ కామ్ వారికి....

అందరికీ కృతజ్ఞతలు

ఎమ్బీయస్ ప్రసాద్

*జనవరి 01, 2012*

mbsprasad@gmail.com

# ఇంతకన్నానందమేమిరా!

ఇంగ్లీషు భాషలో ఆక్సిమొరాన్ అనే విరోధాభాసం వుంది. నిదానంగా తొందరపడు, శాంతంగా కోప్పడు, కరుకైన దయ, జాలిలేని కరుణ లాటివి...

శైలజ అనేది చక్కని పేరు. శైలం అంటే పర్వతం. శైలజ అంటే పర్వతరాజు కూతురు – పార్వతి. కాని ఆ పేరుగల పిల్లల్ని ముద్దుగా 'శైలూ' అని పిలుస్తారు. సన్నటి చక్కటి పిల్లకి 'కొండమ్మా' అని టీక...

అలాగే భక్తవత్సలం అంటే భక్తుల పట్ల వాత్సల్యం కల భగవంతుడు. కాని ఆ పేరుగలవాడిని 'భక్తా!' అని పిలుస్తారు.

మధుసూదనుడు అంటే మధువు అనే రాక్షసుడిని చంపిన విష్ణుమూర్తి. కాని మనం మధుసూదనరావుని మధూ (రాక్షసుడా!) అని ముద్దుగా పిలిచి మురిసిపోతాం.

వెంకటాచలం – వెంకటం అనే పేరుగల అచలం – అనగా పర్వతం. కాని దాన్ని కూడా గుడిపాటి వెంకటాచలం గారి పుణ్యమా అని వెంకటచలం – చలం అని మార్చి పరిమార్చారు. చలపతిరావు అని కూడా పిల్చేశారు.

ఈ భ్రష్టాచారాన్ని మొహమాటం లేకుండా ఖండించేవాడే చలపతి – ఐమీన్ అచలపతి. అతను పేరు విషయంలో ఎంత ఖచ్చితమో – నిత్య జీవన వ్యాపార వ్యవహారాల్లో కూడా అంత ఖచ్చితమూ, స్పష్టమూనూ. అతని ఆలోచన, వివేచన, సమస్యా పరిష్కారంలో ఉపాయరచనా చూస్తే – జీనియస్ అనాలి. అతను అలా చెప్పుకోడు కాని మనం ఒప్పుకుంటాం. చాటుగా అతన్ని మెచ్చేసుకుంటాం – తప్పదు!

హాస్యరసరాజ్యాధినేత వుడ్‌హౌస్ కథల్లో విహరించే జీనియస్ అయిన జీవ్స్ పాత్రే – ఈ ఇంపైన తెలిగింపు కథల్లో అచలపతి. – మైనర్ బాబు వురఫ్ పిల్ల జమీందారు బెర్టీ వూస్టర్ అతి గడుసుగా తెచ్చిపెట్టుకునే కష్టనష్టాలలో అతడిని కాపాడి గట్టెక్కించే సూత్రధారి

– దండలో దారంలాంటి అదృశ్య పాత్రధారి.

ఈ వుడ్‌హౌస్ కథలను ఎమ్బీయస్ ప్రసాద్ గారు తెలుగులో చెప్పారు. ఇది అనువాదం కాదు – అనుసృజనా కాదు.. తెన్గింపు కాదు – తెలుగింపు. ఇంపైన సొంపైన తేట తెలుగులో హాయిగా చెప్పారు..

ప్రసాద్‌గారు బారిస్టరు పార్వతీశం సృష్టికర్త మొక్కపాటి వారికి – వరసకే కాదు – 'మాట–వరస'లో కూడా మంచి వారసుడు.

ఇక వుడ్‌హౌస్ కథల గురించి చెప్పబోవడం దినమణి ముందు దివిటీ పట్టడమే..

ప్రసాద్‌గారు ఈ కథల్లో రేగే ఇంగ్లీషు ధూళిమీద తెలుగు పన్నీటి జల్లుతో పరిమళాలు వెదజల్లారు.

"అచలపతి ముఖం మాడినట్లు తెలియనివ్వలేదు గాని నాకు వాసన తగిలింది."

ఇట్టి కథలు నచ్చేవారికి ఇవి చాలా నచ్చుతాయి, చాలా మెచ్చుకుంటారు. దీనికి ఋజువుంది.

నాకు తెలిసిన ఒక పద్దెనిమిదేళ్ల విద్యార్థి – 'హాసం' పత్రికలో ప్రసాద్‌గారు వ్రాసిన వుడ్‌హౌస్ కథలు చదివి, రుచి మరిగి మరిగి – తన పుట్టినరోజు కానుకగా బట్టలూ బంగారాలూ కొనవద్దని తల్లితండ్రులకి చెప్పి – హైదరాబాద్ వాల్డెన్ షాపులో నాలుగువేల రెండు వందల రూపాయలతో వుడ్‌హౌస్ సాహిత్యం సెట్టు కొనిపించాడు.

ఇంతకన్నానందమేమిరా!

**చెన్నయ్**

**ఏప్రిల్, 2005** **ముళ్లపూడి వెంకటరమణ**

# విషయసూచిక


| | |
|---|---|
| 01 అచలపతీ - అమితజీవీ | 09 |
| 02 అచలపతీ - అరబాటిలు ధైర్యమూ | 19 |
| 03 అచలపతీ - కి ్ర‘కేటూ’ | 29 |
| 04 అచలపతీ- అభౌతిక జీవులూ | 37 |
| 05 అచలపతీ - ఆరంజి కోటూ | 50 |
| 06 అచలపతీ- పాదధూళీ | 60 |
| 07 అచలపతీ- భాగవిపణీ | 68 |
| 08 అచలపతీ- ఆయుర్వేదం చాక్లెట్లూ | 80 |
| 09 అచలపతీ - అటెండెన్సు | 88 |

# అచలపతి - అమితజీవి

ఎవరి సొద వాళ్ళు చెప్పుకోవడంలో ఓ సుఖం ఉంది. అవతలివాళ్ళకు తెలివిమాలిన పనుల్లా, తలతిక్క చేష్టల్లా కనిపించే మన పనుల వెనక ఎంతటి అద్భుతమైన ఆలోచనాపటిమ ఉందో, ఎంత బలీయమైన కారణాలు ఉన్నాయో మనం విశదీకరించవచ్చు.

నా సంగతే తీసుకోండి. బయటవాళ్ళ దృష్టిలో నేనొక పోతుటీగని, పెద్దలిచ్చిన ఆస్తిని అరగదీసి కరగదీస్తున్న సోమరిని; బాధ్యతలంటే భయంచేతనే బ్రహ్మచర్యం ఆశ్రయించినవాడిని; అచలపతి అండగా నిలవకపోతే అడుగు ముందుకు వేయలేని వాజమ్మని. కానీ నా దృష్టిలో నేను?- తక్కిన బుద్ధిహీనుల్లా ఆత్మస్తుతీ, పరనిందా చేసుకోకపోయినా వాస్తవాలు చెప్పేటప్పుడు నా గొప్పతనం ఎలాగూ దాగదు కదా - సరే అన్నీ ఒకేసారి ఏకరువు పెట్టడం ఎందుకు? నా కథలు చదువుతూంటే మీరే తెలుసుకుంటారు.

మఱ్ఱిచెట్టు క్రింద ఏదీ పెరగదని పెద్దలంటారు. పెరిగినా జనాలు దానికేసి చూడకుండా మఱ్ఱిచెట్టునే పట్టుకుని వేలాడుతారని నేనంటాను. అచలపతి తెలివైనవాడే. అంత మాత్రంచేత తక్కినవారందరూ, యజమానినయిన నాతో సహా చవటలని అర్థమా? కానీ అమాంబాపతు జనాభా చేష్టలు చూస్తే అలాగే అనిపిస్తుంది!

ఎందుకంటే ఆ రోజు మా ఇంటిపక్కాయన 'అచలపతిగారున్నారా?' అంటూ వచ్చినప్పుడు, 'అతడు లేడు, లోపలికి రండి' అని నేను సాదరంగా ఆహ్వానించినా, ఆయన పారిపోదామని చూశాడు- "అబ్బే, ఆయనతోనే పనిలెండి, ఏదో సలహా అడుగుదామనీ" అంటూ.

ఇక అచలపతి గురించి చెప్పక తప్పదు. సఖుడు, బంధువు, హితుడు... అంటూ




అర్జునుడిలా వర్ణించదగిన వాడు అచలపతి. అనాథగా మా నాన్న దగ్గర చేరాడు. ఆయనకు ఎడం భుజంగా (మా నాన్నగారిది ఎడం చేతివాటం) మెలిగాడు; ఆయనతో బాటు పల్లె నుండి టౌన్‌కి వచ్చాడు. ఏ పనైనా సరే నియమబద్ధంగా, 'పెర్‌ఫెక్ట్'గా చేసే మనిషి, అందుకే వెంకటాచలపతి అనే తన పేరును పొట్టిచేసి అందరూ 'చలపతీ' అని పిలుస్తుంటే 'చలపతి' అనే మాటకు అర్థం లేదనీ, 'అచలపతి' అనాలనీ అందర్నీ కరెక్ట్ చేసి అలాగే పిలిపించుకొంటాడు. అతనివి అమోఘమైన తెలివితేటలనీ, అతనికి తెలీనిది లేదనీ అతడిని తెలిసిన వాళ్లందరికీ పెద్ద నమ్మకం.

మా వాళ్లు కాలు మీద కాలు వేసుకుని తినేటంత కాసులు సంపాదించి ఇచ్చేరు కానీ కాలువేసి పెట్టే మనుష్యుల్ని ఏర్పాటుచేసి పెట్టలేదు. అందుకని మా అమ్మానాన్నా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=568**